# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 14 మార్చి 2025 | ■ 12 పేజీలు




## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ - గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల తనిఖీ



■ తగ్గుతున్న భూసారం.. భవిష్యత్తు అంధకారం ■ నిర్జీవంగా మారుతున్న పంట భూములు, సహజత్వాన్ని కోల్పోతున్న పుడమి తల్లి

■ కలుషితమవుతున్న భూములు, కష్టంగా మారిన సాగు ■ నీటి కొరత, అధిక వినియోగం ■ అధిక రసాయనిక ఎరువుల వినియోగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మనిషి అభివృద్ధి పేరిట ప్రకృతిని మితిమీరి వినియోగం చేస్తున్న కొద్దీ భూమి సహజ స్వరూపం మారిపోతోంది, వ్యవసాయానికి కీలకమైన భూసారం రోజురోజుకూ తగ్గిపోతోంది, ఒకప్పుడు ఎంతో సారవంతంగా, అన్నీ రకాల పంటలు పండించేందుకు వీలుగా ఉండే భూమి ఇప్పుడు నిస్సారంగా, పోషకాల లోపంతో తన సహజత్వాన్ని కోల్పోతుంది. మన పూర్వీకులు ఎటువంటి ఎరువులు, పురుగులు మందులు వాడకుండానే అన్నీ రకాల పంటలను భూమిలోని సహజ పోషకాలు, సూక్ష్మ జీవుల సహాయంతోనే పండించే వారు, అలాంటి వారు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చాలా సంవత్సరాల పాటు సంతోషకరమైన జీవితాన్నీ గడిపేవారు, కానీ పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహార లభ్యత కొరకు హరిత విప్లవం తరువాత, హైబ్రిడ్ వంగడాలు రావడం విరివిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం వలన నేల ఆరోగ్య స్థితి పూర్తిగా దెబ్బతిన్నది, అలాగే నానాటికి సాగు విధానాలు పూర్తిగా మారిపోయి భూమిని నిస్సారంగా మారుస్తున్నాయి.

6లో

# క్షీణిస్తున్న భూసారం
# క్షోభిస్తున్న భూమాత



5

## ఇక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కుమార్

యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గాలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన కలెక్టర్లతో వర్చువల్ సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఐటీసీ, ఏటీసీ సెంటర్లు లేని ప్రతీ గ్రామీణ ప్రాంతాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.



## హోలీ ఆయారే

■ మోదుగపూల.. వసంతహేళ..! ■ నేడు హోలీ ■ వసంతంలో తొలి పండుగ

■ రెండు రోజులపాటు వేడుకలు ■ వేడుకలకు సిద్ధమైన చిన్నా.. పెద్దా

■ సహజ రంగులే మేలు.. రసాయనాలతో హానీ ■ ముగిసిన కాముని దహనం

రంగుల పండుగ రానే వచ్చింది.. 'శిశి'రను సాగనంపుతూ.. వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ వేడుకకు సమయమైంది.. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళీ హోలీ ఆడుకోవడానికి చిన్నా, పెద్ద తేడా లేకుండా సిద్ధమయ్యారు. కాగా గురువారం రాత్రి ఉమ్మడి జిల్లాలోని ఆయా గ్రామాల్లో కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. చక్కర పేర్లను సేకరించారు.. నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారలకు అలంకరించారు. సంప్రదాయబద్ధంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేశారు.

8

## రేపటి నుంచి ఒంటిపూట బడులు

■ ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు

■ పది పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి స్కూళ్లు

■ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



## హ్యాపీ హోలీ

■ సంప్రదాయంగా పండుగ జరుపుకుందాం

■ జిల్లా వ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ చెక్ పోస్టులు

■ వాగులు, చెరువుల్లో స్నానానికి వెళ్లొద్దు

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





## ఓటర్ల జాబితా సవరణ
# పకడ్బందీగా రూపొందించాలి

**రాజకీయ పార్టీల సమన్వయంతో ఓటరు జాబితా రూపొందించాలి - రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్**




**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ లోగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు తమ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటరు జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ అంశాలపై సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశం తీరు తెలిసేలా వీడియో, ఫొటోలు కవరేజ్ చేయాలని, రిజిస్టర్లు నిర్వహించాలని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ సి.ఈ.ఓ. రాష్ట్ర వెబ్సైట్లో నమోదు చేయాలని తెలిపారు. పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తు ఫారాలు 6,7,8లపై వివరించాలని, నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చే దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. 21వ తేదీలోగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ పూర్తి వివరాలు ఫొటోలు, వీడియోలతో ఎన్నికల సంఘం వెబ్సైట్లో నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో 1 వేయి 470 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, 2, 3 రోజులలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి. చంద్రకళ, ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చండి



**బోథ్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గంలోని సోనాల గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను తీర్చాలని గురువారం ఆ గ్రామస్తులు ఎమ్మార్వో మల్లేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సోనాలలో దాదాపు రెండు వారాల నుండి తీవ్ర నీటి ఏద్దడి ఏర్పడడంతో గురువారం గ్రామస్తులు, నాయకులు చింతల్ బోరి ప్రాజెక్టును సందర్శించారని, అక్కడ ఉన్న నీరు వృథా కాకుండా సోనాల వరకు వచ్చే విధంగా చూడాలని కోరారు. అంతే కాకుండా సోనాల, చింతల్ బోరిఫిడర్‌కు సంబంధించి త్రీఫేస్ విద్యుత్ లైన్ పగలు, రాత్రి ఐదు రోజులు ఆపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, బండారి మురళీధర్, వసంతరావు, భీమ్‌రావ్ పాటిల్ పాల్గొన్నారు.



# బంగారు గొలుసు చోరీ కేసులో దొంగ అరెస్ట్

**జైలుకు వెళ్లి వచ్చిన.. మారని బుద్ధి - వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ - వివరాలు వెల్లడించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్**



**చెన్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసు దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. సిద్దిపేటకు చెందిన అంతర్ జిల్లా నేరస్తుడు అల్లెపు కృష్ణ(47)ను పట్టుకొని పలు కేసులు నమోదు చేశారు. చెన్నూరు పట్టణంలో మూడు రోజుల క్రితం వృద్ధురాలు జంగం మణెమ్మ మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసు చోరీ చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌తో కలిసి మంచిర్యాల జిల్లా డీసీపీ భాస్కర్ వివరాలను వెల్లడించారు. మూడు రోజుల క్రితం పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో జంగం మణెమ్మ తన అవసర నిమిత్తం పాత బస్టాండ్ ప్రాంతానికి వెళ్లింది. సిద్దిపేటకు చెందిన అల్లెపు కృష్ణ ఆమెకు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. మెడలో ఉన్న గొలుసు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించాడు. బలవంతంగా ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. ప్రత్యేక బృందంతో గాలిస్తుండగా గురువారం చెన్నూర్ కొత్త బస్టాండ్ ప్రాంతంలో పోలీసులను చూసి నిందితుడు పారిపోతుండగా పట్టుకున్నారు. నేరం ఒప్పుకోవడంతో దొంగిలించిన రెండు తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తాగుడుకు బానిసై రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో దొంగతనాలు చేసి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. ఇతనిపై ఇప్పటి వరకు వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ సీఐ రవికుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్ రావు, హెచ్ సీలు వి.సంపత్, దేవేందర్, పీసీ ఎన్.జీవన్ లను డీసీపీ సన్మానించారు.

## సంప్రదాయంగా హోలీ జరుపుకుందాం

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జిల్లా ప్రజలు హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఈ సందర్భంగా ఆయన హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ సంవత్సరం పాల్గుణ మాసం పౌర్ణమి రోజున దేశ వ్యాప్తంగా పండుగను జరుపుకుంటారని, జిల్లా ప్రజలు అందరూ ఆనందోత్స వాలతో, సంతోషంగా హోలీ పండుగను సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించుకోవాలని, పిల్లలు రంగులు చల్లుకొనే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

# ఎండలోనే 'ఉపాధి' పనులు

**పని ప్రదేశంలో కానరాని వసతులు - ఇబ్బందులు పడుతున్న కూలీలు**



**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఇలాంటి తరుణంలో మట్టి పనులు చేయటం ఉపాధిహామీ కూలీలకు కష్టసాధ్యమే. పైగా పని ప్రదేశాల్లో నీడ సౌకర్యం ఉండటం లేదు. ఎవరకి వారే తాగునీటి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అత్యవసర ఔషధాల కిట్లు అందుబాటులో ఉండటంలేదు. కూలీలకు పనిప్రదేశంలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ఒక్కో కూలీకి రూ. 2.50 చొప్పున ప్రభుత్వం అందజేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 91,721 జాబ్ కార్డులు ఉండగా 1,70,268 మంది కూలీలు పనిచేస్తున్నారు.

**నిలిచిన అలవెన్స్‌లు..**
ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు గతంలో ఫిబ్రవరి నుంచి మే వరకు కూలీలు చేసిన పనికి 30 శాతం అదనపు భత్యం చెల్లించేవారు. ప్రయాణ, కరవు భత్యం (టీఏ,డీఏ) ఖర్చు కింద గడ్డపారకు పది రూపాయలు, తట్టకు ఐదు రూపాయలు, మంచినీటికి ఐదు రూపాయలు, ఐదు కిలోమీర్లకు పైగాదూరం నుంచి వచ్చేవారికి 20 రూపాయల చొప్పున ఇవ్వాలి. వీటితో పాటు పనిప్రదేశంలో నీడ కల్పించి విశ్రాంతి తీసుకునేలా చూడాలి. కేంద్ర ప్రభుత్వం వీటిని నిలిపివేయడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

**నిబంధనలు బేఖాతరు...**
జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అధికారులు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. కూలీలకు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ కిట్లు, తాగునీరు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి. కానీ జిల్లాలో ఎక్కడా ఐదేళ్ల కాలంగా ఈ సౌకర్యాలు కల్పించడంలేదు. దీంతో ప్రతీ సంవత్సరం 44, 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత ల్లోను కూలీలు ఉపాధి పనులు చేస్తూ అవస్థలు పడాల్సి వస్తోంది. నీడ సౌకర్యం లేకపోవడంతో కూలీలు చెట్ల కిందనే సేదతీరుతున్నారు. గతంలో వేసవిలో కొందరు కూలీలు వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురైన, మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. ఉదయం 8 గంటలలోపే పనులకు వెళ్లే ఉపాధిహామీ కూలీలు మధ్యాహ్నం 12 గంటల వరకు పనులు ముగించుకుని ఇంటికి వస్తుంటారు. కనీసం తాగునీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో తమతో పాటు సీసాల్లో నీరు తీసుకువెళ్తుంటారు. పనులకు ఉపయోగించే పలుగు, పార, మంచినీటికి రోజువారీ అలవెన్సులు చెల్లిస్తున్నామని చెబుతున్నా అవి కూడా సకాలంలో అందిన సందర్భాలు లేవు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు ఈసారైనా పనిప్రదేశాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని ఉపాధిహామీ కూలీలు కోరుతున్నారు.

**నిరాశలో కూలీలు...**
2022లో ఉపాధిహామీ పనులు చేసే కూలీలకు కేంద్రం 12 రూపాయలు పెంచింది. 2023లో 15 రూపాయలు అదనంగా చెల్లించారు. గతేడాది 28 రూపాయలు పెంచగా కనీస వేతనం 300 రూపాయలకు చేరింది. అయినా కూలీలు నిరాశతో ఉన్నారు. గతంలో ఫిబ్రవరి నుంచి జూన్ వరకు దినసరి కూలీతో పాటు వేసవి భత్యం చెల్లించేవారు. ఆ సమయంలో 15 నుంచి 30 శాతం వరకు అధికంగా ఉండేది. రెండేళ్ల నుంచి దీనిని తొలగించారు.



## రాజకీయ పార్టీల ప్రతినిధులతో
# సమావేశాలు పూర్తి చేయాలి

**ఓటర్ల జాబితా సవరణ పకడ్బందీగా రూపొందించాలి - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**




**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మార్చి 19లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంఆర్‌ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు, వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజర్షి షా, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

---

### డ్రైవింగ్ కోర్సులలో శిక్షణ కోసం
# దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్**

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని వెనుకబడిన తరగతుల యువతీ, యువకులకు డ్రైవింగ్ కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించేదుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ - హైదరాబాద్ ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ- హకీంపేట, హైదరాబాద్ నుండి హెచ్.ఎం.వి., ఎల్.ఎం.వి. డ్రైవింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, 38 రోజుల శిక్షణ పూర్తి అయిన తరువాత సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులకు పర్మనెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుందని, హకీంపేటలోని టి.ఎ. జెడ్.ఎస్.టి.సి. (టి.జి.ఆర్.టి.సి.) ద్వారా అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎల్.ఎం.వి. కొరకు 18-45 సంవత్సరాల, హెచ్.ఎం.వి. కొరకు 20-45 సం?ల వయస్సు ఉండి, 8వ తరగతి ఉతీర్ణులై ఉండి, ఆధార్కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉ ండాలి), పాస్ పోర్ట్ ఫోటోలతో జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్-5లో గల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ నుండి 31వ తేదీ సాయంత్రం 5గంటల వరకు కార్యాలయ పనివేళలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత గల అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి




**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు జాతీయ కుష్టు వ్యాధి పైన సర్వే కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా ఈరోజు జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో 14 9 ఆరోగ్య ఉపకేంద్రాలు, 650 ఆశా కార్యకర్తల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కుష్టు వ్యాధి నిర్మూలనకు చేపట్టాల్సిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కుష్టు వ్యాధి ఆరు నెలల నుండి 12 నెలల్లో పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్, ఉపవైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, అనిల్, కృపాబాయి, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ రాఘవయ్య, డీడీఎం ప్రవళిక, వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు ఈట రాకేష్, నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరి మౌనిక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అరేపల్లి వంశీనాథ్, రెడ్డవేణ శ్రీనాథ్, కార్తీక్, రేవంత్, స్వరాజ్, సల్మాన్, సాయి, అరవింద్, సాయి, సల్ల సాయి, వెంకట్ సాయి, సల్మాన్, ప్రవీణ్, సుమంత్, మహంతి, పింగిలే గౌతమ్, రాజ్ కుమార్, బబ్బి, కరణ్, సాగర్, బిఆర్ఎస్‌వి టౌన్ అధ్యక్షులు అరుణ్, మైనారిటీ టౌన్ అధ్యక్షులు అలీ భాయ్, టౌన్ జనరల్ సెక్రెటరీ ఖలీం, నాయకులు మురుకూరి శ్రావణ్, మద్దెల గోపి, చంద్ర శేఖర్, ధర్మేందర్, దాగం చరణ్, ఖలీల్, మహేందర్,చరణ్,యశ్వంత్, బబ్బుల్ పాల్గొన్నారు.

### నకిలీ విత్తనాలను
### విక్రయించినా, సాగు చేసినా
# క్రిమినల్ కేసులు



**కాసిపేట, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
భూమికి, మనుషులకు, పశువులకు నష్టం చేసే నకిలీ విత్తనాలు అమ్మినా, సాగు చేసినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కాసిపేట తహసీల్దార్ భోజన్న, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏవో చల్ల ప్రభాకర్ హెచ్చరించారు. గురువారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రం లోని రైతు వేదికలో నకిలీ పత్తి విత్తనాలు, గ్లైసిల్ బీటీ పత్తి విత్తనాలను అరికట్టడంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని రైతులను సూచించారు. రశీదును, విత్తన ప్యాకెట్‌ను పంట కాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. తీసుకున్న రశీదు పైన విత్తన రకం, లాట్ నెం, రేటు వివరాలు ఉండే విధంగా చూసుకోవాలని, విత్తన ప్యాకెట్ మీద లాట్ నెంబర్, విత్తన తయారీ తేదీ, గడువు తేదీ చూసుకోవాలని సూచించారు. రైతులు లూజుగా ఉన్న సంచులలోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, నకిలీ పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ అనే కలుపు నాసిని మందును తట్టుకునే పత్తి విత్తనాలకు మనదేశంలో అనుమతి లేదని వెల్లడించారు. గ్లైసిల్ మందును తట్టుకునే బీటీ పత్తి రకంను సాగు చేయడం వలన భూమి ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమన్నారు. కార్యక్రమంలో ఏఈవో రమ్య, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**లక్షెట్టిపేట, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
సతీష్ అనే నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ గురువారం తెలిపారు. నిందితుడు సతీష్ ఈనెల 11వ తారీకున ఒక మహిళ ఇంట్లో ఒంటరిగా ఉండడం గమనించి మహిళ ఇంట్లోకి చొరబడి తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడు సతీష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
జాతీయ ఆరోగ్య సంస్థలో నూతనంగా మంజూరైన ఎం.ఎం.యు. యూనిట్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి నేరుగా ముఖాముఖి పద్ధతిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 1 వైద్య అధికారి పోస్టుకు ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసి టి.ఎస్. మెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, 1 నర్సింగ్ అధికారి పోస్టుకు బి.ఎస్సీ / జి.ఎన్.ఎం. నర్సింగ్ కోర్స్ ధృవపత్రం, టి.ఎస్. మెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, 1 లాబ్ టెక్నీషియన్ పోస్టుకు బి.ఎస్సి / ఎం.ఎల్.టి. / డి.ఎం.ఎల్.టి., ల్యాబ్లో 2 సం౹౹ల అనుభవం, టి.ఎస్. పారామెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, 1 పారామెడిక్ కమ్ అసిస్టెంట్ పోస్టుకు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 10.30గంటల నుండి 19వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయ పని వేళలలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు నిజ ధృవీకరణ పత్రాలు, గెజిటెడ్ అధికారి సంతకం చేసిన ధృవపత్రాల నకలు ప్రతులు స్వయంగా తీసుకురావాలని, జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్-1 బ్లాక్లో మొదటి అంతస్తులో గల ఎఫ్-25లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. నోటిఫికేషన్, దరఖాస్తు ఇతర వివరాలకు జిల్లా అధికారిక వెబ్ సైట్ http://mancherial.telangana.gov.inలో, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నోటీసుబోర్డులో ఉంచడం జరిగిందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

## తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రావణి

**జైపూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని ప్రోత్సహించాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రావణి పేర్కొన్నారు. గురువారం కుందారంలోని జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ అండ్‌క్రాఫ్ట్ ప్రదర్శనను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే స్వీయ క్రమ శిక్షణ కలిగి ఉంటే ఏ రంగం లోనైనా రాణించవచ్చన్నారు. గత సంవత్సరం టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ కింద పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్ టీచర్ చిప్పకుర్తి శ్రీనివాస్ శిక్షణతో మెళకువలు నేర్చుకున్న విద్యార్థులు వేసిన వివిధ పెయింటింగ్‌లు, కళాకృతులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం టీజీఎఫ్‌డీసీ అధికారులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు అనురాధ, ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్‌కుమార్, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రతీ విద్యార్థిలో నైపుణ్యం ఉంటుంది..**
ప్రతీ ఒక్క విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని మోటివేషనల్ స్పీకర్ సత్యప్రకాష్ అన్నారు. పట్టణంలోని బాలికల గురుకు లంలో గురువారం పీఎంశ్రీ స్కీంలో బాగంగా విద్యార్థు లకు ఏర్పాటు చేసిన మనో విశ్లేషణాత్మక ప్రేరణ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్క విద్యార్థిలో అనేకమైన నైపు ణ్యాలు దాగి ఉంటాయని వాటికి వెలికితీసి దాన్నే లక్ష్యంగా పెట్టుకుని దాని సాధన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ రమాకళ్యాణి మాట్లాడు తూ ప్రతీఒక్కరు లక్ష్యం ఎంచుకుని చదివి పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ రావు, జూనియర్ వైస్‌ప్రిన్సిపల్ శ్రీలత పాల్గొన్నారు.






# స్థూపం నిర్మాణానికి స్థలం కేటాయించాలి



**బెల్లంపల్లి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో మాదిగ అమరవీరుల స్మారక స్థూపం నిర్మాణానికి స్థలం కేటాయించి సహకరించాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ జోష్ణతో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు మాది హక్కుల దండోరా నాయకుల ఆధ్వర్యంలో గురువారం రోజు వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనర్సు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడంతో సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించడంతో వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్, అధికార ప్రతినిధి రాజాలింగు, నియోజకవర్గ చేరికల ఇంచార్జి శేఖర్, పట్టణ అధ్యక్షులు ఎనగందుల శివాజీ,పట్టణ ప్రధాన కార్యదర్శి కాంపల్లి సతీష్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగే సారయ్య, యువ సేన అధ్యక్షులు గడ్డల కుమార్, పట్టణ కార్యదర్శి వేముల మల్లేష్ , కలువల అనిల్,పుల్లరి కనక రాజ్, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య



**బెజ్జూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
బెల్లూరు మండలం కేంద్రంలో గురువారం మద్యానికి బానిసై పురుగుల మందు తాగి లక్ష్మయ్య (64) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బెబ్బర్ గ్రామానికి చెందిన కావిడే లక్ష్మయ్య అనే వృద్ధుడు మద్యానికి బానిసై తరచు ఇంట్లో గొడవలు పడుతుండేది. ఇంట్లో ఎవరూలేని సమయంలో గురువారం పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలోఉన్న లక్ష్మయ్యను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య కమ లభాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో

# ప్రపంచ కిడ్నీ దినోత్సవం

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
కిడ్నీ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి, డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జ్ షేక్ రహీల్, ఆరోగ్యశ్రీ అధికారి రాకేష్, ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ కిడ్నీ ఆరోగ్య పరిరక్షణ, డయాలసిస్ చికిత్స ప్రాధాన్యత వంటి విషయాలపై అవగాహన కల్పించారు.





# ముందస్తు హోలీ సంబరాలు

**తాండూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం ముందస్తు హెూలీ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు డ్యాన్సులు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. పాఠశాల ఎస్‌వో కవిత మాట్లాడుతూ రసాయన రంగులతో హోలీ ఆడితే అనారోగ్యం పాలవుతామని, సంప్రదాయ రంగులతో హెూలీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, సుమన, కళావతి, జ్యోత్స్న, శిరీష, ఉపాధ్యాయులు, విద్యారినులు పాల్గొన్నారు. మందమర్రి ఏరియాలోని ఆయా గనుల వద్ద గురువారం సింగరేణి కార్మికులు ముందస్తు హెూలీ వేడుకలను నిర్వహించారు. ఆయా డిపార్ట్‌మెంట్ల కార్మికులు ఒకరికొకరు రంగులు పూసుకుం టూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. కేకే5 గని వద్ద పిట్ సెక్రెటరీ సది ఆధ్వర్యంలో కార్మికులు అన్ని డిపార్ట్‌మెంట్ల వారీగా రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు పాల్గొన్నారు. జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో ముందస్తు హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగులు చల్లుకున్నారు.



## ఓటర్ల జాబితా సవరణ

# పకడ్బందీగా రూపొందించాలి

## రాజకీయ పార్టీల సమన్వయంతో ఓటరు జాబితా రూపొందించాలి - రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్

**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం సాయంత్రం హైదరాబాద్ ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్‌లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు పంపించాలని సూచించారు. 21వ తేదీలోగా పెండింగ్‌లో ఉన్న దర ఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కు మార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, మిని ట్స్ ఆఫ్ మీటింగ్ పూర్తి వివరాలు ఫొటోలు, వీడియోలతో ఎన్నికల సంఘం వెబ్సైట్లో నమోదు చేస్తామని తెలిపారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్, ఆయా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## గంజాయి స్వాధీనం

**గుడిహత్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం ఇద్దరు నిందితులు తిడికే రంజన, వినాయక్ గంజాయి అమ్మడానికి వచ్చి పోలీసులకు చిక్కారు. ఖచ్చి తమైన సమాచారం మేరకు ఎస్సై మహేందర్ సిబ్బందితో వెళ్లి ఇద్దరిని అదుపులోకి తీసుకొని 400 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని వారిద్దరిపై కేసును నమోదు చేశారు. ఎవరైనా గంజాయిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇచ్చోడ సీఐ భీమేష్ హెచ్చరించారు.

## గంజాయి కేసులో ఆరుగురు అరెస్ట్

**చెన్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా భీమారంలో గంజాయి కేసులో ఆరుగురు యువకులను అరెస్టు చేసినట్లు డీసీపీ. భాస్కర్ తెలిపారు. గురువారం జైపూర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. మంచిర్యాల-చెన్నూరు జాతీయరహదారిలో భీమారం ప్రభుత్వ కలప డిపో వద్ద దుర్గం సందీప్, దుర్గం సంజయ్, వనపర్తి కరుణాసాగర్, రావుల ఆదర్శ్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఎస్సై శ్వేత వారిని తనిఖీ చేయగా కిలోన్నర గంజాయి లభించింది. చెడు వ్యసనాలకు అలవాటుపడిన కాసిపేటకు చెందిన సందీప్, అంకుసాపూర్‌కు చెందిన సంజయ్ మహారాష్ట్రలోని చంద్రాపూర్ రైల్వేస్టేషన్ సమీ పంలో గుర్తుతెలియని వ్యక్తులవద్ద గంజాయి కొనుగోలు చేసి ఇక్కడ విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఈనెల 11న చంద్రాపూర్‌లో కిలోన్నర గంజాయి కొనుగోలు చేసి గురువారం భీమారంలో కిష్టంపేటకు చెందిన వనపర్తి కరుణాసాగర్, రావుల ఆదరకు విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ నలుగురితో పాటు భీమారంకు చెందిన స్వస్తికుమార్, శ్రీనివాస్‌ను బస్టాండ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు డీసీపీ తెలిపారు. సమావేశంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్వేత పాల్గొన్నారు.

## మట్కా, గుట్కాను రూపుమాపాలి

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు గాంజా, గుట్కా, మట్కాను పూర్తిగా రూపుమాపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నళిని రెడ్డి జిల్లా ఎస్పీని కోరారు. నూతనంగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయనను గురువారం పోలీస్ కార్యాలయంలో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక కార్యకలా పాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూనే ప్రత్యేక షీ టీం ద్వారా మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. మ హారాష్ట్ర నుంచి జిల్లాకు మద్యం దిగుమతి చేయకుండా, జిల్లాల విక్రయిస్తున్న కల్తీ మద్యం పై చర్యలు తీసుకుంటూనే గొలుసు దొంగతనాలు అరికట్టాలని కోరారు. దీనికి స్పందించిన ఆయన జిల్లా ప్రజలకు రక్షణ కల్పించడం కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## లింగనిర్ధారణ చేస్తే చర్యలు

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని దయాగ్నోస్టిక్ కేంద్రాలను తనిఖీ చేశారు. స్కానింగ్, ఇతర పరీక్షలకు సబంధించిన ధరల పట్టికను ఆస్పత్రిలో ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ సాధన, సిబ్బంది ఉన్నారు.

# ఇక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు



**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన కలెక్టర్లతో వర్చువల్ సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే రాష్ట్రంలో 70ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివి ధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. ఇదే తరహాలో ఐటీసీ, ఏటీసీ సెంటర్లు లేని ప్రతి గ్రామీ ణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్‌లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏటీసీ సెంటర్లు నిర్మాణానికి అనువైన

### కలెక్టర్లతో ఉపాధి కల్పనాధికారి సమావేశం

ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45ఏటీసీ కేంద్రాలను గ్రామీ ణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాల్లో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్‌స్ట్రక్టర్లు సులు వుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుంద ని సూచించారు. ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ.టీ.సీ కేంద్రాల ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారంలోగా పంపిస్తామని తెలిపారు. జూమ్ మీటింగ్ లో ఆర్డీవో వినోద్ కుమార్, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్స్, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల నమోదులో జాప్యం చేయొద్దు



**బోథ్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
కేసుల నమోదులో జాప్యం చేయొద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్, బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్లను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఒక మొక్క నాటి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న వాహనాలపై వాటి స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి, బోథ్ సర్కిల్ సీఐ వెంకటేశ్వరరావ్, బోథ్, బజార్‌హత్నూర్ ఎస్సై ప్రవీణ్, అప్పారావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో చలివేంద్రం ఏర్పాటు

**వాంకిడి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఖాతాదారుల దాహార్తి తీర్చేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వాంకిడి మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ జాడి కృష్ణ టీజీబీ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు పెరుగుతున్నాయని, బ్యాంకుకు వచ్చే ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకొన్నామని వివరించారు. పనులు నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీముఖ్, సీఎస్పీ ప్రతినిధులు దుర్గం రాకేష్, రామగిరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




## సమాజ రక్షణకు పనిచేయాలి



**వాంకిడి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
సమాజ రక్షణ కొరకు ప్రతి ఒక్కరు సమతా సైనికై పని చేయాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కార్ అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్‌చార్జి దుర్గం సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమత సైనిక్ 98వ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అణగారిన ప్రజల రక్షణ కొరకు శిక్షణ తీసుకొని ఆపద సమయంలో ఆదుకోవడానికి సిద్ధంగా ఉండే వారే సమతా సైనిక్ దళ్ సభ్యులన్నారు.

## హనుమాన్ ఆలయం రావి చెట్టులో గధ



**లోకేశ్వరం, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామంలో వీర హనుమాన్ గుడి వద్ద రావి చెట్టుపై గధ ఏర్పడింది. హనుమాన్ మాలదారులు గమనించి గ్రామస్థులకు తెలియజేశారు. దీంతో పెద్ద ఎత్తున గ్రామస్తులు చెట్టు వద్దకు చేరుకొని ఆంజనేయ స్వామి స్వయంగా వెలిసారని గురువారం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**గుడిహత్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గుడిహత్నూర్ మండలంలో గురువారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఉప్పాలేటి రవి కార్ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని అనుమానాస్పదంగా మృతిచెంది ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై మహేందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం రిమ్స్‌కు తరలించారు.

## అటవీ శాఖ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకుల ధర్నా




**ఖానాపూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణం అటవీశాఖ కార్యాలయం ఎదుట గురువారం సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండలంలోని రంగాపేట్ గ్రామపంచాయతీ పరిధి కొత్తగూడెంలో వారం రోజులు క్రితం అటవీశాఖ అధికారులు గోనే స్వామి గుడిసెను తొలగించి ఆ కుటుంబాన్ని రోడ్డుపై పడేసిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజు, డివిజన్ కార్యదర్శి సునారికరి రాజేష్ మాట్లాడారు. భూపోరాటం ద్వారా సాధించుకున్న రంగాపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడెంలో దాదాపు 40 కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలతో కొం దరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించినట్లు వారు పేర్కొన్నారు. కొత్తగూడెంలో అప్పటి ప్రభుత్వం గ్రామానికి రోడ్డు సౌ కర్యం, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. కానీ అటవీ శాఖ అధికారులు వారం రోజుల క్రితం దౌర్జన్యంగా మండలంలోని కొత్తగూడెంలోని గోనే స్వామి మల్లేశ్వరి ఇంటి గుడిసెను తొలగించి స్థలాన్ని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అధి కారులపై చర్యలు తీసుకోవాలని, గోనే స్వామి ఇంటి స్థలాన్ని ఇచ్చి వారి కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు లింగన్న గూట్ల ప్రసాద్, గోనే స్వామి, గోగు శేఖర్, రేగుల గంగన్న, మచ్చ కైలాస్ మానక శ్రీనివాస్, చంద్రకళ, సావిత్రి పాల్గొన్నారు.



■ తగ్గుతున్న భూసారం.. భవిష్యత్తు అంధకారం ■ నిర్జీవంగా మారుతున్న పంట భూములు, సహజత్వాన్ని కోల్పోతున్న పుడమి తల్లి

■ కలుషితమవుతున్న భూములు, కష్టంగా మారిన సాగు ■ నీటి కొరత, అధిక వినియోగం ■ అధిక రసాయనిక ఎరువుల వినియోగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**మనిషి అభివృద్ధి పేరిట ప్రకృతిని మితిమీరి వినియోగం చేస్తున్న కొద్దీ భూమి సహజ స్వరూపం మారిపోతోంది, వ్యవసాయానికి కీలకమైన భూసారం రోజురోజుకూ తగ్గిపోతోంది, ఒకప్పుడు ఎంతో సారవంతంగా, అన్నీ రకాల పంటలు పండించేందుకు వీలుగా ఉండే భూమి ఇప్పుడు నిస్సారంగా, పోషకాల లోపంతో తన సహజత్వాన్ని కోల్పోతుంది.** మన పూర్వీకులు ఎటువంటి ఎరువులు, పురుగులు మందులు వాడకుండానే అన్నీ రకాల పంటలను భూమిలోని సహజ పోషకాలు, సూక్ష్మ జీవుల సహాయంతోనే పండించే వారు, అలాంటి వారు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చాలా సంవత్సరాల పాటు సంతోషకరమైన జీవితాన్నీ గడిపేవారు, కానీ పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహార లభ్యత కొరకు హరిత విప్లవం తరువాత, హైబ్రిడ్ వంగడాలు రావడం విరివిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం వలన నేల ఆరోగ్య స్థితి పూర్తిగా దెబ్బతిన్నది, అలాగే నానాటికి సాగు విధానాలు పూర్తిగా మారిపోయి భూమిని నిస్సారంగా మారుస్తున్నాయి.

# క్షీణిస్తున్న భూసారం
# క్షోభిస్తున్న భూమాత

భూసారం అనేది మట్టిలో ఉండే పోషకాలు, ఖనిజ పదార్థాలు, సూక్ష్మజీవుల సమతుల్య సమూహం. ఇవి పంటల పెరుగుదలకు, భూమి జీవశక్తిని నిలిపి ఉంచేందుకు కీలకం. మట్టిలో నత్రజని, భాస్వరం, పొటాషియం, సేంద్రీయ పదార్థాలు, సూక్ష్మజీవులు ఉండటం వల్లనే పంటలు ఆరోగ్యంగా వుండడం అధిక దిగుబడులు సాధించడం జరుగుతోంది. భూమి సారం కోల్పోతే, పంటల పెరుగుదల మందగిస్తుంది, భవిష్యత్తులో ఆహార సంక్షోభం, పర్యావరణ అసమతుల్యత ఏర్పడే ప్రమాదం ఉంది.

**భూసారం క్షీణించడానికి గల ప్రధాన కారణాలు...**

వ్యవసాయంలో యాంత్రికరణ, పారిశ్రామికీకరణ ప్రారంభించినప్పటి నుండి, ప్రపంచమంతటా నేలలోని సేంద్రీయ పదార్థం గణనీయంగా తగ్గింది. ఏనేల అయినా వ్యవసాయానికి పనికొచ్చేదిగా ఉండాలంటే, అందులో కనీసం 3 నుండి 6% వరకు సేంద్రీయ పదార్థం ఉండాలి, కానీ ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో, ఇది 1% కంటే తక్కువగా ఉంది. భారతదేశంలోని 62% మట్టిలో సేంద్రీయ పదార్థం 0.5% కంటే తక్కువగా ఉంది.

**ఇది ఇలా ఎందుకు జరిగింది?**

మనం ఒక టన్ను పంట పండించాము అంటే, దానర్థం మనం నేల పైపొరలోని ఒక టన్ను మట్టిని తీసేశాము అని. మరి దాన్ని తిరిగి బర్తీ చేయడం ఎలా? పంట భూముల్లో జంతువులు, చెట్లు ఉన్నప్పుడు సహజంగానే అది తిరిగి భర్తీ అయ్యేది, ఎందుకంటే సేంద్రీయ సారాన్ని మట్టిలోకి తిరిగి చేర్చే ఏకైక మార్గం, చెట్ల నుండి వచ్చే పచ్చని చెత్త ఇంకా జంతువుల వ్యర్థాలు.

**అధిక రసాయనిక ఎరువుల వినియోగం...**

విరివిగా యూరియా, డీఏపీ, పొటాష్ వంటి రసాయన ఎరువుల వినియోగం వల్ల మట్టిలో సహజ పోషక విలువలు తగ్గిపోతాయి, దీర్ఘకాలంలో సూక్ష్మజీవులు నశించి, భూసారం క్షీణతకు లోనవు తుంది, అలాగే మితిమీరిన పురుగు మందులు, కలుపు మందుల వాడడం కూడా భూమిలోనే సూక్ష్మ జీవుల నాశనాకి కారణం అవుతుంది, ఇది జీవుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.

**అతిగా సాగు చేయడం, పంట మార్పిడి చేయక పోవడం...**

భూమికి విశ్రాంతి లేకపోవడం, నిరంతరం సాగుచేయడం, ఒకటే రకం పంటను ఎక్కువ సాగుచేయడం వల్ల భూమిలొ పోషక విలువలు తగ్గడం, సూక్ష్మ జీవులు నశించడం వంటివి జరిగి భూసారం పూర్తిగా క్షీణించడం జరుగుతోంది.

**అటవీ వినాశనం...**

అడవులు మట్టిని కాపాడే సహజ రక్షక ప్రాకృతిక వ్యవస్థల



అడవులను నరికివేయడం వల్ల భూమి పై పొరల క్షీణత పెరిగి, వరదల సమయంలో భూమి కోతకు గురి అయి సహజ పోషకాలను భూమి కోల్పోతుంది.

**నీటి కొరత, అధిక నీటి వినియోగం...**

పొదుపుగా నీటిని వాడకపోతే, భూమి తేమ కోల్పోయి పీచుబారిపోతుంది, భూగర్భజలాలు తగ్గిపోతే పంటల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుంది.

**పరిశ్రమల కాలుష్యం...**

రసాయనాలతో కలుషితమైన వ్యర్థాలు భూమిలో చేరడం వల్ల పండ్లలో, కూరగాయల్లో విషతత్వం పెరుగుతుంది,ఇది భూమిని సారరహితంగా, విషపూరితంగా మార్చేస్తుంది.

**భూసారం తగ్గడం వల్ల కలిగే దుష్ఫలితాలు..**

పంటల దిగుబడి తగ్గిపోవడం, భూమిలో సారం తగ్గితే, పంటలు ఎదుగుదల ఆశించినంతగా వుండదు, దిగుబడులు తగ్గుతాయి, ఆహార సంక్షోభం ఏర్పడే అవకాశం ఉంది.

**మానవ ఆరోగ్యంపై జీవుల మనుగడపై ప్రభావం...**

భారతదేశంలో పండించే కూరగాయల్లో పోషక విలువలు గత 25సంబీ లలో 30%పడిపోయాయి, ప్రపంచంలో చాలా చోట్ల వైద్యాలు మాంసాహారం నుంచి శాకాహారం వైపు మళ్లిస్తుంటే మన దేశంలో మాత్రం చాలా మంది శాకాహారం నుంచి మాంసాహారం వైపు ప్రోత్సహిస్తున్నారు దానికి కారణం, పంటల ద్వారా లభించే ఆహార పదార్థాలలో పోషకాలు లోపించడం, తద్వారా మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు వుండక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్ధాయి, దీని ప్రభావంగా పోషకాహార లోపం, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివి జరుగుతాయి, 3సంబీ కంటే తక్కువ వయస్సు వున్న భారతీయ పిల్లల్లో 70%మంది రక్త హీనతతో ఉన్నారంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. మట్టిలో జీవ ద్రవ్య పదార్థం గత 50ఏళ్లలో 80% తగ్గింది ఇది ఇలాగే కొనసాగితే ఈ శతాబ్దం చివరికల్లా భూమి పొరపై 80%పురుగుల, కీటకాలు నశించిపోతాయి , భూమిపై పురుగుల, సూక్ష్మజీవులు, కీటకాలు నశించన మరుక్షణం మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది ,భూమి మీద 80% జీవులు భూమిపై 39అంగుళాల మట్టిపై మాత్రమే జీవిస్తాయి ఇది భూమి మీద ఉన్న మట్టి సగటు లోతు, మట్టిలో సారం తగ్గేకొద్ది క్షిణత భయంకరంగా వుంటుందీ

**పర్యావరణ అసమతుల్యత...**

భూమి పోషకాలను కోల్పోతే, పొలాలు , చెట్లు ఎండిపోతాయి, భూమిపై పచ్చదనం క్షీణిస్తుంది,జీవ వైవిధ్యం దెబ్బ తింటుంది ఫలితంగా వాతావరణ మార్పులు వేగంగా జరిగి పర్యావరణ అసమతుల్యతలు ఏర్పడతాయి

**జీవ వైవిధ్యం నష్టం...**

భూమిలో ఉండే సూక్ష్మజీవులు, పురుగులు, కీటకాలు సమతుల్యత కోల్పోతాయి,ఇది వ్యవసాయ భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుంది. వరదలు, కరువులు వంటి వాటికి దారి తీస్తుంది. ఎక్కడైనా విపరీతమీ మైన వరదలు సంభవించినప్పుడు మూడు నెలలు తిరగక ముందే అక్కడ కరువు వస్తుంది , వర్షపు నీరే నీటికి ఆధారం, చెరువులు, కాల్వలు, నదులు, మొదలైనవి నీటి గమ్యస్థానలే కానీ నీటిని సృష్టించేవి కావు వర్షాలు పడినప్పుడు నీరు భూమి కింది పొరలలో చేరి భూగర్భ జలాలు పెంచే విధంగా వుండాలి కానీ భూమి పొరల్లో సారం లేక పూడిక వలన నీరు నేల పైనే ప్రవహించి వాటి గమ్య స్థానాలకు చేరుతుంది, నేలపై వున్న సారవంతమైనమట్టి అంతా కొట్టుకుపోయి నదులు, సముద్రాలలో చేరుతుంది, భూములు మైదానాలలా మారుతున్నాయి, పోషకాలు లేని భూమి నీటిని నిల్వ ఉంచలేకపోతుంది, దీని వల్ల నీటి కొరత మరింత తీవ్రమవుతుంది.

**భూసారాన్ని పెంచే కొన్ని మార్గాలు...**

సేంద్రియ వ్యవసాయం, రసాయనాలను తగ్గించి జీవన ఎరువులు(ట్రైకోడర్మ, మైకొ రైజా, సుడోమొనాస్, అజటొబాక్టర్ వంటివి) సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు(గోమూత్రం, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, పిల్లిపేసర, జనుము వంటివీ) వాడడం ద్వారా భూమిలో సూక్ష్మజీవులు పెరిగి, సేంద్రీయ పదార్థం వృద్ధి చెంది భూమి సారవంతమవుతుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల మందుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారానే నేలను సారవంతంగా మార్చగలము.

**పంట మార్పిడి విధానాలు...**

పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్) ద్వారా భూమిలో ఒకే రకమైన పంటను ఏళ్ల తరబడి సాగు చేయకుండా పంటల మార్పిడి ద్వారా వివిధ పంటలను సాగుచేయడం వలన నేలలో పోషక విలువలు పెరుగుతాయి, సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి, నేల ద్వార సంక్రమించే రోగాలు, చీడ పీడల ప్రబావం తగ్గుతుంది అలాగె క్రాప్ హాలిడేస్ కూడా, భూసారం పునరుద్ధరణకు సహాయపడుతుంది..

**అటవీ ప్రాంతాలను పరిరక్షించడం...**

చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూసారం నిల్వ ఉంచవచ్చు,మట్టి క్షీణతను అడ్డుకోవడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చు.

**నీటి సద్వినియోగం...**

డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగాన్ని సమతుల్యం చేయాలి, భూమిలో తేమను కాపాడేందుకు ముల్చింగ్ విధానం ఉపయోగించాలి.

**వ్యవసాయ విధానాలను పునరుద్ధరించాలి...**

ప్రభుత్వాలు,రైతు సంఘాలు, శాస్త్రవేత్తలు కలసికట్టుగా భూసార సంరక్షణ విధానాలు రూపొందించాలి. భూసార పరీక్షలపై రైతులకు అవగహన కల్పించి , అవసరమైన మోతాదులోనే ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూ సారన్ని కాపాడవచ్చు. పెరుగుతున్న జనాభాకు సరిపడ ఆహార ఉత్పత్తి జరగాలంటే వున్న భూమినే సారవంతంగా మార్చి వినియోగించాలి. మట్టిలో సూక్ష్మ జీవుల మనుగడ వుంటేనే భూమి సజీవంగా వుంటుందనే విషయాన్ని అందరూ గ్రహించి భూసారాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సారం లేని నిర్జీవమైన భూమి భవిష్యత్తు తరాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. భూమి అనేది సమస్త కోటికి జీవనాధారం,కానీ భూమి నిస్సారం అవుతున్నా కొద్దీ మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. భూమిలో సారం లేకపోతే ఆహారం లేదు, ఆరోగ్యం లేదు చివరికి జీవితమే లేదు. కాబట్టి, ఇప్పుడే అందరం భూసార సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. అన్నిటికీ జీవనాధారం భూమి, ఆరోగ్యకరమైన, సారవంతమైన భూమిని భావి తరాలకు అందిస్తేనే అందమైన, ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించుకోగలగుతాం లేదంటే భవిష్యత్తు చాలా భయంకరంగా ఉంటుంది

**మట్టిలో జీవం వుంటేనే మనిషికి జీవితం ఉంటుంది**

'భూమిలో సారం ఉంటేనే సమస్త జీవరాశికి మనుగడ ఉంటుంది.

జి.అజయ్ కుమార్,
వ్యవసాయ నిపుణులు







## రేషన్ బియ్యం పట్టివేత

**కన్నెపల్లి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జంగంపల్లిలో ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు. పక్కా సమాచారం మేరకు జంగంపల్లిలో పెద్దింటి వెంకటేశం ఇంట్లో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయని సమాచారంతో పోలీసు సిబ్బందితో వెళ్లి ఎస్సై తనిఖీ నిర్వహించగా మూడు క్వింటాళ్ల యాభై కిలోలు ప్రభుత్వ రేషన్ బియ్యం దొరికినట్లు తెలిపారు. సుర్జాపూర్‌కు చెందిన ఇందూరి లక్ష్మణ్ ఇంట్లో నిల్వ ఉంచాడని తెలపడంతో రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

**సారంగాపూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్ మండలంలోని గోపాల్‌పేట్ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదాలలో ఒకరికి తీవ్రగాయాలైనట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. నిర్మల్ మండలం తాంసి గ్రామానికి చెందిన బరుకుంట బాబు గురువారం ద్విచక్ర వాహనంపై గోపాల్‌పేట్ శివారులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొన్నాడు. ఘటనలో ఆయనకు తీవ్రగాయాలు అయ్యాయి వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం నిర్మల్ ఆసుపత్రికి తరలించారు.

## ఆత్మహత్యకు యత్నించిన మహిళ చికిత్స పొందుతు మృతి

**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి చెందినట్లు ఎస్సై ఇస్లావత్ నరేశ్ తెలిపారు. మండలంలోని లంబాడిహేటి గ్రామానికి చెందిన అజ్మీర శాంతాబాయి (53) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈక్రమంలో అప్పులు కావడంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 11న మంగళవారం ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి గురువారం తెల్లవారు జామున మృతి చెందింది. మృతురాలి కుమారుడు అజ్మీర ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఐకే 1-ఏ గనిలో ప్రమాదం కార్మికుడికి గాయాలు

**జైపూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

ఇందారం ఐకే-1ఏ గనిలో గురువారం జరిగిన ప్రమాదంలో సపోర్టుమెన్ కార్మికుడు అంగల రాజయ్యకు గాయాలయ్యాయి. ఉదయం షిఫ్టు విధులుకు వచ్చిన రాజయ్య గనిలో ఎన్-8 ప్యానెల్ 13డీప్ ఆఫ్ సెవెన్ లెవల్లో పని చేస్తుండగా హఠాత్తుగా సైడ్ ఫాల్ కావడంతో గాయాలయ్యాయి. తోటి కార్మికులు రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌కు తరలించారు. కార్మికుడిని ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్ నాయకులు పరామర్శించారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ప్రమాదం జరిగిందని, అందుకు కారకులపై చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ నాయకులు తిప్పరపు సారయ్య డిమాండ్ చేశారు. గాయపడ్డ కార్మికుడికి న్యాయం చేయాలన్నారు.

# సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలి





- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

ఏదైనా సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. గురువారం రామగుండం కమిషనరేట్ సమావేశ మందిరంలో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల ఎస్సైలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అంటే సవాళ్లతో కూడుకున్నదని, ప్రతీ అధికారి వారి వ్యక్తిగత జీవి తానికి, తోటి సిబ్బంది జీవితాలకు విలువనివ్వాలని అన్నారు. సిబ్బందితో మాట్లాడి దర్బార్ వంటివి నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో కష్టపడి సరైన మార్గంలో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు ఒంటరిగా కాకుండా ఇద్దరు ముగ్గురు తక్షణమే ఘటన స్థలానికి చేరుకుంటే విలువైన సమాచారం లభిస్తుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, విధుల్లో అంకిత భావంతో పని చేయాలని ఆయన సూచించారు.

### సంప్రదాయ పద్ధతిలో హోలీ జరుపుకోవాలి...

సంప్రదాయ పద్ధతిలో హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీపీ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. హోలీ పండుగకు సహజ సిద్ధమైన రంగులు వినియోగించాలన్నారు. మద్యం సేవించి సంబరాలు చేసుకోవద్దని, స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని వాగులు, బావులకు వెళ్లకూడదన్నారు. అదే విధంగా ఎవరితోనైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం మత్తులో మహిళలపై రంగులు చల్లడం, మోటారుసైకిళ్లపై అల్లర్లు చేయడం, గుంపులు గుంపులుగా తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలన్నారు.

# 'అపార్' నమోదు వేగవంతం చేయాలి




**ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల అపార్ గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అపార్ గుర్తింపు సంఖ్య అందించాలన్నారు. వేసవిలో పాఠశాలల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు నాణ్యమైన పోషకాహారం అందించాలని, సరుకుల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవాల న్నారు. సమావేశంలో ఆర్డీవో లోకేశ్వర్రావు, డీటీ డీవో రమాదేవి, ఎస్ఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - చెన్నూరు ప్రభుత్వాస్పత్రిని తనిఖీ**



**చెన్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మున్సిపల్ పరిధిలో 6,7 వార్డుల్లో తాగునీటి సరఫరా ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా లేకుండా శుద్ధమైన తాగునీటిని అందించాలని తెలిపారు. నీటి ట్యాంకులు, పైపులైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుంచి మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం చెన్నూరులో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా క్షయ, మొండి క్షయ కేసులను పరీక్షలు చేసి గుర్తించేందుకు ట్రూనాట్ యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. ఆస్తి పన్నులు వంద శాతం వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో క్షయ ప్రోగ్రాం సమన్వయకర్త సురేందర్, సూపర్ వైజర్ అశోక్, ల్యాబ్ సూపర్ వైజర్ వేణు పాల్గొన్నారు.

## యువతీ, యువకుడిపై దాడి

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం-టేకుమట్ల క్రాస్ రోడ్డు వద్ద బుధవారం రాత్రి 7.20గంటల ప్రాంతంలో ఓ యువతీ, యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి దారి దోపిడీకి పాల్పడ్డారు. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. కుమురంభీం జిల్లా రెబ్బెనకు చెందిన ఆరికెళ్ల సుమన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో చికిత్స పొందుతున్న తన బంధువులను చూడడానికి వెళ్లాడు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో సుమన్ తన బంధువైన యువతి(25)తో కలిసి సీసీసీ నస్పూర్ వైపు వెళ్తున్న క్రమంలో టేకుమట్ల క్రాస్ రోడ్డు వద్ద ఆగారు. గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వారి వద్దకు వచ్చి దాడి చేశారు. ఇద్దరిని కొట్టుకుంటూ చెట్ల పొదల్లోకి లాక్కెళ్లి వారి వద్ద ఉన్న రూ. 4వేలు నగదు, సెల్ ఫోన్ లాక్కొని ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీధర్ వివరించారు. గురువారం సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ పరిశీలించారు. కాగా, రాత్రి సమయంలో ముగ్గురు వ్యక్తులు యువకుడిపై దాడి చేసి యువతిపై అఘాయిత్యానికి పాల్పడ్డారనే ప్రచారం జరిగింది. రోజంతా విచారణ జరిపిన పోలీసులు యువతీ, యువకులపై దాడి జరిగినట్లు పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

విద్యుత్‌షాక్‌తో ఒకరు మృతి చెందిన సంఘటన మావల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఛత్తీస్‌గడ్‌కు చెందిన కౌజుర్ రంజిత్ (35) మావల మండల కేంద్రంలో నివాసం ఉంటున్నాడు. మేసీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రాత్రి ఇంట్లో కూలర్ స్విచ్ వేయడంతో షాక్‌కు గురయ్యాడు. కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని భార్య జోశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు.

## వన్యప్రాణుల వేటగాళ్ల అరెస్ట్

**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

హాజీపూర్ మండలం సబ్బెపల్లి శివారులోని మామిడి తోటలో వన్యప్రాణుల మాంసం విక్రయిస్తున్న ముగ్గురు వేట గాళ్లను గురువారం అరెస్టు చేసినట్లు లక్సెట్టిపేట అటవీ రేంజ్ అధికారి సుభాష్ తెలిపారు. టీకానపల్లికి చెందిన సత్తయ్య, వెంకటేశ్, ధర్మారం గ్రామానికి చెందిన లక్ష్మణ్ అలుగును వేటాడి మాంసం విక్రయిస్తుండగా వారిని అరెస్ట్ చేసి అలుగు మాంసం, పొలుసును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# హోలీ ఆయారే



రంగుల పండుగకు విస్తృత ఏర్పాట్లు
పట్టణంలో కొనుగోళ్ల సందడి..
చిన్నారుల కోసం ప్రత్యేక వస్తువులు...

సంబరాల కేళీ.. ఆనందాల హోలీ.. స్నేహితులు.. బంధువులు.. ఆత్మీయులు.. అనురాగాలను పంచుకుంటూ.. రంగులను చల్లుకునేందుకు సమాయత్తం అమ్యారు.. కాముని పూర్ణిమ.. మంగళవారం జిల్లా అంతా రంగులమయం కానుంది.. పండుగ కోసం అవసరమయ్యే వివిధ రకాల రంగులు చల్లుకుంటారు.. కుడుకల పేర్లు.. చక్కరబెండ్లు ఒకరినొకరు పంచుకుంటున్నారు. వీటి విక్రయాలు నాలుగు రోగులుగా జోరుగా కొనసాగుతున్నాయి.. పట్టణంలో ప్రధాన కూడళ్ళలో కొనుగోళ్ల సందడి నెలకొంది.



## పండుగకు ప్రత్యేకం

రంగోలీ పండుగకు కుడుకలు, చక్కెరబెండ్ల పేర్లు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి.. ముఖ్యంగా చిన్నారులను ఎక్కువగా ఆకట్టుకుంటాయి.. నోరుతీపి చేసుకుంటూ ఈ పండగను ఘనంగా జరుపుకుంటారు.. కుడుకల పేర్ల కిలో ధర రూ.100, చెక్కరబెండ్ల ధర రూ.80వరకు పలుకుతున్నాయి.. సుమారుగా రూ.1.5లక్షల వరకు వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా.. సుమారుగా రూ.3లక్షల వరకు రంగుల విక్రయాలు జరుగుతున్నట్లు అంచానా.హోలీ సందర్భంగా కుడుకల దండలు చిన్నారుల మెడల్లో వేయడం మన సంప్రదాయం. ఎండు కొబ్బరి కర్జూరాలు ఆరోగ్యానికి మంచిదని, ముఖ్యంగా చిన్న పిల్లకు ఎంతో మేలు చేస్తాయని భావించి వీటిని వారికి బహూమానంగా ఇస్తారు.మార్కెట్‌లో కిలో కుడుకల దండల ధర రూ.80పలుకుతోంది.







## చిన్నారుల కోసం ప్రత్యేక వస్తువులు...

చిన్నారులు పండుగ పూట రంగులాటల్లో మునిగి చిన్నారులు సరదాగా గడుపుతారు. అందుకే వారి అభిరుచికి తగ్గట్లుగా పలు బొమ్మ స్ప్రేయర్లు మార్కెట్‌లోకి వచ్చేశాయి.. రంగులను చల్లుకునేందుకు రకరకాల బొమ్మలతో తయారు చేసిన స్ప్రేయర్లు పిల్లలను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.. పిస్తోల్, పిల్లనగ్రోవి, ఐస్‌క్రీమ్, కార్ల ఆకారాల్లో పిచికారి బొమ్మలు అందుబాటులో ఉన్నాయి.. ఈ రంగుల స్ప్రేయర్ల ధరలు రూ.10నుంచి రూ.200వరకు ఉన్నాయి.. వివిధ రకాల రంగులను మార్కెట్లో విక్రయిస్తున్నారు.. ముఖ్యంగా పట్టణానికి చెందిన రంగుల వ్యాపారులు పెద్ద ఎత్తున రంగుల దుకాణాలను ఏర్పాటు చేశారు. పౌడర్ రంగులు అందుబాటులో ఉన్నాయి.. ధర యాభై గ్రాములకు రూ.10నుంచి విక్రయిస్తున్నారు. చిన్నారులకు అందుబాటు ధరలో ఉండే ప్లాస్టిక్ బొమ్మల స్ప్రేయర్స్ వచ్చాయి..



## సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలి..

హెూలీ పండగును సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలని, రసాయన రంగులతో జాగ్రత్తగా ఉండాలని కంటి వైద్యులు సూచిస్తున్నారు.. పూర్వం సహృదయులో గులాల్, పూల రేకులు ఉపయోగించి ప్రకృతి సిద్ధమైన రంగులను వాడే వారన్నారు.. కానీ నేడు పండుగ స్వరూపం మార్చి కృత్రిమ రంగులతో, రసాయానిక రంగులు, గ్రీస్, మోటార్ వాహనాల వ్యర్థపదార్థాలైన ఆయిల్స్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో అనేక రుగ్మతలు తలెత్తుతున్నాయని. వీటిని అరికట్టి ప్రకృతి సిద్ధమైన రంగులు వాడి తగు జాగ్రత్తలు తీసకుంటే పండుగను ఆనందంగా జరుపుకోవచ్చని అన్నారు. శరీరానికి, ఆరోగ్యానికి ఉపయోగపడే పలు సూచనలు చెప్పారు.

### ఇవీ జాగ్రత్తలు..

వేడుకలు జరుపుకునే ముందు శీరరమంతా ముందుగా నూనె లేదా పెట్రోలియం జెల్లి రాసుకోవాలి. గులాల్, పౌడర్ రంగులను మాత్రమే ఉపయోగించాలి. రంగులను పూసుకునేటప్పుడు కళ్ళు, నోరుమూసి ఉంచాలి. కృత్రిమ, రసాయానిక రంగులు వాడకుడదు. బలవంతంగా ఇతరుల ముఖం, శరీరంపై పూయరాదు. తెల్లని వస్త్రాలు ధరించడం శ్రేయస్కరం. మన సంతోషాన్ని గురించి ఇతరులల సంతోషాన్ని రంగుల ద్వారా భంగపరచరాదు.. చెడు అలవాట్లు తృజించి పండగ జరుపుకోవాలి.






## 21 సలార్ రీరిలిజ్...

### ప్రభాస్ అంటే ఆమాత్రం కేజ్రీ ఉంటుంది..?

కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘపపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు.

Lavanya Tripathi



## అనుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్‌రోల్ ?



### అఆ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్దతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.



## గ్లామర్ డోస్ పెంచేసిన మెగా కోడలు

సొట్టబుగ్గల చిన్నది లావణ్య త్రిపాఠి 'అందాల రాక్షసి' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఫస్ట్ మూవీతోనే యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ.. తర్వాత వరుస ఆఫర్లతో బిజీ అయింది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్న సమయంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. తర్వాత కొన్నాళ్లు మ్యారేజ్ లైఫ్ ఎంజాయ్ చేసిన ఈ జంట విదేశాల చుట్టూ విహార యాత్ర చేశారు. తర్వాత.. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీ అయిపోయారు. ఈ క్రమంలోనే మ్యారేజ్ తర్వాత లావణ్య 'మిస్ పర్‌ఫెక్ట్' అనే వెబ్ సిరీస్‌లో నటించింది. ఈ వెబ్ సిరీస్ ఊహించినంత ఫలితాన్ని దక్కించుకోలేకపోయింది. ఇప్పుడు 'సతీ లీలావతి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే.. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్ అయిన లావణ్య గ్లామర్ షోతో ప్రేక్షకులకు పిచ్చెక్కిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ అమ్మడు స్కిన్ కలర్ డ్రెస్ ధరించి స్కిన్ షో చేస్తూ.. క్యూట్ ఫొటోలు షేర్ చేసింది. ప్రజెంట్ ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. 'సూపర్.. వేరీ క్యూట్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.






## ఈ గడియారం వేరీ హాట్ గురూ..

జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ఎన్టీఆర్ కొత్త లుక్ తో పాటు, అయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూపాయలు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది.

## మోహన్‌బాబుపై సంచలన ఆరోపణలు

ఖమ్మం జిల్లా సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు అనే వ్యక్తి నటుడు మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ శివారు జల్‌పల్లి గెస్ట్ హౌస్ ఒకప్పటి హీరోయిన్ సౌందర్యదని.. దాన్ని నిర్మాత మోహన్‌బాబు బలవంతంగా లాక్కున్నారన్నది చిట్టిమల్లు వాదన. ఆ గెస్ట్‌హౌస్‌ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని అనాధ ఆశ్రమానికి లేదంటే మిలటరీకి అప్పగించాలని డిమాండ్ చేశాడు. అలాగే మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశాడు. చిట్టిమల్లు ఆరోపణలపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య ఆస్తిని మోహన్‌బాబు లాక్కున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని లెటర్ రిలీజ్ చేశారు. మోహన్ బాబుతో సౌందర్య ఎలాంటి భూ లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. పాతికేళ్లుగా రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని.. తమ మధ్య ఎ లాంటి వివాదాలు లేవన్నారు. తాను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తానని, తామంతా ఒకే కుటుంబంగా ఉంటామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు వెంటనే ఆపాలని లేఖలో కోరారు రఘు.





## అమీర్‌ఖాన్ ఇంటికి వెళ్లిన సల్మాన్, షారూఖాన్‌లు

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మార్చి 14న తన 60వ పుట్టినరోజును జరుపుకోనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ప్రీ బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు సినీ ప్రముఖులు. అయితే ఆమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు గుర్తుండిపోయే విధంగా ఉండేందుకు బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ అతడికి కలిసినట్లు తెలుస్తుంది. బుధవారం రాత్రి ఆమీర్ ఖాన్‌ని కలిసి అతడి ఇంటినుంచి బయటకు వస్తున్న సల్మాన్, షారుఖ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒక వీడియోలో సల్మాన్ ఖాన్ అమీర్ ఇంటి నుండి బయటకు వస్తున్నట్లు కనిపించగా.. ఇందులో అమీర్ ను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు సల్మాన్. ఇంకో వీడియోలో షారుక్ వెళ్లబోతుండగా.. ఆమీర్ షారుక్ ముఖంని కవర్ చేసుకోమని చెప్పడం.. షారుఖ్‌ని సెక్యూరిటీ సిబ్బంది కవర్ చేయడం చూడవచ్చు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలను మీరు చూసేయండి. సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం సికందర్ సినిమాలో నటిస్తుండగా.. ఆమీర్ సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. షారుఖ్ ప్రస్తుతం కింగ్ అనే ప్రాజెక్ట్‌లో నటిస్తున్నట్లు సమాచారం.





# దివ్యాంగులు తప్పనిసరిగా యుడీఐడీ పొందాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని దివ్యాంగులు తప్పనిసరిగా యునిక్ డిసెబిలిటి ఐ.డి. కార్డు పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, ఆర్.ఎం.ఓ. భీష్మ లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మీ-సేవ ఆపరేటర్లకు సదరం నుండి యుడిఐడి బదిలాయింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సదరం సర్టిఫికెట్టు బదులుగా యు.డి.ఐ.డి. పొందేందుకు అర్హులు పోర్టల్ www.swavlambanacard. gov.in, మీ-సేవ కేంద్రాల ద్వారా వారి వివరాలు నమోదు చేసి యుడిఐడి. కార్డు పొందాలని, ఈ విషయంపై గ్రామాలు, మండలాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి-2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి పత్రము పొందేందుకు యు.డి.ఐ.డి. పోర్టల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన లబ్ధిదారులకు యుడిఐడి కార్డు పోస్టు ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు అందించడం జరుగుతుందని, ఆన్లైన్ డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న దివ్యాంగులు రాష్ట్రంలో పింఛన్లు, ఇతర ప్రయోజనాలను పొందే విధానం వివరించారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకొని యునిక్ డిసెబిలిటి ఐ.డి. కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొల్లమాంబ జయంతి



నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
తొలి తెలుగు మహిళా కవయిత్రి, మొల్లమాంబ 585వ జయంతి ఉత్సవాల ను జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ కూడలిలోని విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా, పట్టణ కుమ్మర సంఘం, కుమ్మర ఉద్యోగుల సంక్షేమ సంఘం (కేవ) ఆధ్వర్యంలో మొల్లమాంబ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుమ్మరుల ఆరాధ్య దైవం మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించాలని, కుమ్మరుల సంక్షేమం కొరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేపట్టాలని, కుమ్మరులను బీసీ-ఏలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్, కేవా అధ్యక్షుడు పరమేశ్వర్, జిల్లా కోశాధికారి టి.శంకర్, కేవా ప్రధాన కార్యదర్శి పి.సాయన్న, రవి కాంత్, చంద్రయ్య, స్వామి, మధు, నారాయణ, శ్యాంసుందర్, కృష్ణసాగర్ పాల్గొన్నారు.

## సమస్య ఉంటే సమాచారం ఇవ్వాలి

సిర్పూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉంటే వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని ట్రాన్స్కో ఏఈ శేషారావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ట్రాన్స్కో ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు సాగు మోటార్లకు స్టార్టర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పంటల సాగుకు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.

## కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి

ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌కు వివిధ పనులకు వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్‌ను పరిశీలించారు. ఎండల నేపథ్యంలో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు చల్లని తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఏవో మధుకర్‌ణు ఆదేశించారు. ఫ్రిడ్జ్‌లో లోపాలుంటే మరమ్మతులు చేపట్టాలన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు చర్యలు



ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. మండలంలోని కౌటగూడ, జన్కాపూర్ అంగన్వాడీ కేంద్రాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో మంజూరైన మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. చిన్నారులకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అందించే పోషకాహారం గర్భిణులు, పిల్లలకు సక్రమంగా అందించాలన్నారు. వేసవిలో ఇబ్బందులు లేకుండా నిత్యం సూపర్వైజర్లు సెంటర్లను సందర్శించాలని సూచించారు. కాలం చెల్లిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా పోషణ్ అభియాన్ సమన్వయకర్త గోపాలకృష్ణ, సూపర్వైజర్లు లైలా, పెంటుబాయి తదితరులు పాల్గొన్నారు.

# 17నుంచి కుష్టు వ్యాధి సర్వే

నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
17 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో చేపట్టే లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమం కొనసాగుతుందని డీఎంహెచ్ డాక్టర్ రాజేందర్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా, వ్యాధి ఇతరులకు వ్యాపించకుండా అడ్డుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి కుష్టు వ్యాధిని గుర్తించడానికి ప్రతీ ఒక్కరినీ పరీక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి లెప్రసీ కేసులు గుర్తించి చికిత్సలు అందించాలన్నారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధి కారి బారే రవీందర్ డిప్యూటీ పీఎంవో రాజేశ్వర్, ఫిజి యోథెరపిస్ట్ కిషనరావు, వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షక అధికారులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో శుక్రవారం జరిగే డయల్ యువర్ డిఎం టీజీఎస్ఆర్టీసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ అన్నారు. ఈ డయల్ యువర్ డిఎం కార్యక్రమము శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడుతుందని, కావున జిల్లా పరిధిలోని ప్రయాణికులు 9959226006 నెంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు, సమస్యలను, తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకోగలరని డిపో మేనేజర్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 'ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీలను బహిష్కరించాలి'

మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)
కాంట్రాక్టర్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ సింగరేణి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్న ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీలను బహిష్కరించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అన్నారు. సింగరేణి ఐక్యవేదిక సంఘాల నాయకులతో కలిసి ఆయన గురువారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని ఆయా సంఘాల నాయకులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. బొగ్గు బ్లాకుల వేలానికి విరుద్ధమని ఎన్నికలకు ముందు ప్రకటించిన గుర్తింపు సంఘం నాయకులు నేడు మాటమార్చడంలో మర్మమేమిటో కార్మికులు ఆలోచించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య, వి.అనిల్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పి. అశోక్ కుమార్, ఏఐఎఫ్టీయూ కార్యదర్శి గోళ్ల అంజన్న, కార్యదర్శి మేకల పోషమల్లు, ఐఎఫ్టీయూ, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

### స్థానికులకు అన్యాయం...

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో స్థానిక భూనిర్వాసిత, కాంట్రాక్టు కార్మికులకు పవర్మేక్ కంపెనీ తీవ్ర అన్యాయం చేస్తోందని, ఇతర రాష్ట్రాల కార్మికులు, ఉద్యోగులకు వేలల్లో జీతాలు, ఇంటి కిరాయిలు చెల్లిస్తోందని, ఇక్కడి కార్మికులకు సరిగ్గా వేతనాలు ఇవ్వడం లేదని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తెలిపారు. జైపూర్ ప్రెస్ క్లబ్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్టీపీపీ నుంచి పవర్మేక్ కంపెనీ బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు సారయ్య, సాయి కృష్ణరెడ్డి, సంపత్, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లీకూతుళ్ల ఆత్మహత్యాయత్నం

### తల్లి మృతి.. విషమంగా కూతురు పరిస్థితి

మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా కేంద్రంలో తల్లి కూతుళ్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఘటనలో తల్లి మృతి చెందగా కూతురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. చున్నంబట్టి వాడ ఏరియాలో నివాసముంటున్న పస్తం పోశమ్మ (80) తన కూతురు రాజమ్మ (35) ఇద్దరు కలిసి ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఇద్దరు కలిసి మద్యం సేవించారు. ఇంటికి వచ్చిన తరువాత ఇద్దరూ గొడవ పెట్టుకున్నారు. అనంతరం గుర్తు తెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన మనువడు పస్తం బిమేశ్ ఆటోలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తల్లి పోశమ్మ రాత్రి మృతి చెందింది. కూతురికి ప్రభుత్వ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు వారి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ దివాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అటవీ ప్రాంతంలో సమగ్ర సర్వే

సారంగాపూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
మండలంలోని కౌట్ల(బి) అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ఏడీ సంపత్ ఆధ్వర్యంలో అటవీ ప్రాంత అభివృద్ధి, పెరుగుతున్న మొక్కలు, తదితర సమగ్ర జాబితా సర్వేను నిర్వహించారు. అడవుల్లో అటవీశాఖ ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల తోపాటు అడవుల్లో పెరుగుతున్న వృక్షసంపద, గడ్డి జాతుల పెరుగుదల తదితర అంశాలను గురించి సర్వే చేపట్టారు.

## ఎక్స్‌రే మిషన్ అందజేత

ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
క్షయ నియంత్రణ కేంద్రానికి అవసరమైన హ్యాండిల్ ఎక్స్‌రే మిషన్‌ను సుశోధన స్వచ్ఛంద సంస్థ సభ్యులు గురువారం డీఎంహెచ్ నరేందర్ రాథోడ్‌కు అందించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. జిల్లాలో వంద రోజుల క్షయ గుర్తింపు కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఇంటింటికీ వెళ్లి అనుమానితుల నమూనాల సేకరించి, ఎక్స్‌రే తీసి ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రెండు ఎక్స్రే మిషన్లు మాత్రమే ఉన్న విషయాన్ని సుశోధన స్వచ్ఛంద సంస్థ ఎండీకి తెలుపగా ఆయన నెలపాటు వినియోగించుకునేందుకు హ్యాండిల్ ఎక్స్‌రే మిషన్ ఇచ్చారని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు వెళ్లినప్పుడు అనుమానితులకు అప్పటికప్పుడే ఎక్స్‌రే తీసి వ్యాధి నిర్ధారించే అవకాశముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీబీ అధికారిణి సుమలత, సమియొద్దీన్ పాల్గొన్నారు.

## 47 మంది జూనియర్ లెక్చరర్లు

ఆసిఫాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)
టీజీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో జూనియర్ లెక్చరర్లుగా ఎంపికైన వారు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం జిల్లాకు 47 మంది జూనియర్ లెక్చరర్లను కేటాయించిందని డీఐఈవో కళ్యాణి తెలిపారు.

# ఆదివాసీ గ్రామాల్లో దురాడీ ధూంధాం



- ఆదివాసీ గూడేల్లో 'పులారా' ఉత్సవం..
- గిరిజన సంప్రదాయాలతో పూజలు
- ముగిసిన కాముని దహనం
- మోదుగపూల.. వసంతహేళ..!
- నేడు హోలీ
- వసంతంలో తొలి పండుగ
- రెండు రోజులపాటు వేడుకలు
- వేడుకలకు సిద్ధమైన చిన్నా.. పెద్దా
- సహజ రంగులే మేలు.. రసాయనాలతో హానీ





**ఉట్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
గుడాల్లో దురాడి (కాముడి దహనం) ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాముడు దహనమైన బూడిదతో మరుసటి రోజున హెూలీ వేడుకలు జరుపుకో వడం అడవి బిడ్డల ఆనవాయితీగా వస్తుంది. హెూలీ పండగ నేపథ్యంలో ఆదివాసీ గ్రామాల్లో సందడి నెలకొంది. గురువారం ఉట్నూర్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఆదివాసి పెద్దలు గ్రామస్తులు కుడకలు, చెక్కరి బిళ్లలను అందించారు. కాముడి దహనం రోజు పటేల్, ఇతర గూడెం పెద్దలు ఉపవాస దీక్షలతో సమీప అడవికి వెళ్లి వెదురు బొంగులు తెచ్చి, రెండు వెదురు బొంగులను పక్కన పెట్టి మిగితా వాటితో చిక్కం (పులారాలు) కట్టారు. వీటిలో ఒకటి మతారి (భార్య)గా, రెండవది మాత్ర(భర్త)గా వ్యవ హరించి, ఈ పులారాలకు గ్రామ పటేల్ ఇంటిలో కుడకలు, గారెలు, వంకాయలు, ఉల్లిగడ్డలు, మోదుగు పూలతో పులా రాలను తయారు చేసుకొని సాయంత్రం ఇళ్లలో నుండి మగవారు గ్రామ పటేల్ ఇంటికి చేరుకొని, కుడుకలు, మొదుగ పువ్వులు, పుల్లారాలను, చక్కెర పొంగలిను, చొప్పగడ్డి, తరదిర పూజ సామగ్రితో గ్రామ పటేల్ ఇంటి నుండి సంప్రదాయ వాయిద్యాలతో గూడెం పోలిమేరలకు చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అగ్నిమంట ఏర్పాటు చేసి రెండు వైపులా వెదురు బొంగులు పెట్టి పుల్లా రా దండలను వాటికి కట్టి అగ్నికి చూపిస్తూ కోలలను దహనం చేసి పూజలు నిర్వహించారు. మంటలకు వెదురు బొంగులు వంగి బొంగులకు కట్టిన పులారాలు కింది పడే టప్పుడు గొంగలితో ఓడిసి పట్టుకున్నారు. ఈ సమయంలో నృత్యం చేస్తూ మంటలపై దాటుతూ సంబరాలు చేసుకున్నారు. చిన్న పిల్లలు చక్కర పేర్లు వేసుకోని సందడి చేస్తూ, ఇలా చేస్తే వచ్చే వేసవిలో ఇప్పపువ్వు బాగా కాస్తుందని వారి నమ్మకం. అనంతరం పులారాల నుండి సేకరించిన వస్తువులను నైవేద్యంగా వండి గుడెంలో ఇంటింటా పంచి, రాత్రి పటేల్ ఇంటి నుండి ప్రత్యేక వైవేద్యంతో కామద హనం చోటుకు వెళ్లి ఆటా పాటలు, పూజలతో రాత్రంతా జాగరణ చేస్తారు. మరుసటి ఉదయం కాముడి దహనం బూడిదను చేన్లలలో చల్లడం, ఇంటి ముందు గీత గీసీన తరువాతనే హెూలీ పండగను ఘనంగా నిర్వహించుకుంటారు. ఆదివాసీలు నిర్వహించుకునే దురాడీ ఉత్సవాల్లో మహి ళలకు ప్రవేశం ఉండదు. కానీ ఉత్సవం జరుగుతున్నప్పుడు. కొద్ది దూరం నుండి అంబలిని నైవేద్యంగా సమర్పించి ఇళ్లకు వెళ్తారు.

### గూడేల్లో 'పులారా' ఉత్సవం
### గిరిజన సంప్రదాయాలతో పూజలు...

**కెరమెరి, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ గూడేల్లో గురువారం సంప్రదాయబద్ధంగా పులారా ఉత్సవం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతీ ఇంటి నుంచి కుడుకలను తీసుకువచ్చి గ్రామ పటేల్‌కు ఇచ్చారు. అంతకు ముందే అడవి నుంచి తీసుకువచ్చిన రెండు వెదురు బొంగులకు మాతారా, మాతరల్‌గా నామకరణం చేసి వాటికి కుడుకలు, గారెలు, వంకాయలు, ఉల్లిగడ్డలు, చక్కెర బిళ్లలు అమర్చారు. ఆయా గ్రామాల గ్రామ పటేళ్లు వాటికి పూజలు చేశారు. ఆ తర్వాత వాటికి మంటపెట్టారు. ఆచారం ప్రకారం కొందరు యువకులు వరుసగా అందులోంచి దూకారు. అనంతరం డోలు, సన్నాయిలతో కాముడి దహనం వరకు వెళ్లారు. గ్రామంలోని ప్రతీ కుటుంబం రొట్టెలు, పప్పులు తీసుకువచ్చి కాముని దహనం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సహపంక్తి భోజనం చేశారు. రాత్రంతా అక్కడే బస చేశారు. అక్కడున్న బూడిదను ఎవరూ దొంగిలించకుండా కాపాడారు. నేడు దురాడి (రంగులుచల్లుకోవడం)సంబరాలు జరుపుకోనున్నారు.

### భక్తిశ్రద్ధలతో కామ దహనం...

**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఆనంద కేళి రంగుల హోలీ రానే వచ్చింది. చిన్నా, పెద్ద, పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ రంగులు, సంతోషం, సామూహిక ఆనందం, మంచి చెడు మధ్య పోరాటాన్ని సూచిస్తుంది. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది. హెూలీ బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేస్తుంది. వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచే పండుగ సందడి మొదలైంది. రాత్రి కామదహనం నిర్వహించారు. పలు గ్రామాల్లో కాముడు కాల్చగానే హెూలీ పండుగను ప్రారంభించారు. రంగులు చల్లుకుని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యాసంస్థల్లోనూ ముందస్తు హోలీ నిర్వహించారు. పండుగ విశేషాలను పిల్లలకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం హెూలీ పండుగను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.

### కోలలు, కొప్పుల సందడి..

హోలీ పండుగ వస్తుందంటే గ్రామాల్లో హనుమాన్ ఆలయాలు, కూడళ్లవద్ద పెద్దలు, యువకులు అంతా కలిసి రాత్రిపూట కోలాలు వేయడం ఆనవాయితీగా వస్తోంది. లయబద్ధంగా పాటలు పాడుతూ ఒకరికొకరు కోలలు వేసుకుంటూ అలా చుట్టూ తిరుగుతుండటం ఆకట్టుకుంటుంది. జిల్లా కేంద్రంలోనూ బాగులవాడ, నగరేశ్వరవాడ, వెంకటాద్రిపేట, ద్యాగవాడ తదితర గల్లీల్లో ఇప్పటికీ కోలాలు వేస్తున్నారు. గురువారం రాత్రి కోలలు వేశారు. తరాలు మారుతున్నా ఇప్పటికీ జిల్లాలోని చాలా గ్రామాల్లో కోలలు, జడకొప్పులనూ వేయడం ఆనవాయితీగా సాగుతోంది.

### బాసర మండల కేంద్రంలో..

**బాసర, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని రవీంద్రాపూర్, శారదానగర్, గాదే హనుమాన్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, పోచమ్మ గల్లి, బుర్ర గణేష్ కాలనీలలో భక్తిశ్రద్ధలతో గురువారం గ్రామస్తులు కామదహనం నిర్వహించారు. హోలీ పండుగకు ఒకరోజు ముందు రాత్రి కాముని దహనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. నిర్మల్ జిల్లా బాసరలోని బజార్ గల్లి కాలనీలో డప్పుచప్పుల మధ్య కాముని దహనాన్ని నిర్వహించారు.

### ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో...

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ గ్రామీణ మండలం కొత్తూరు గ్రామంలో ఓడ్ ప్రజలు కామదహన పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాలుంకే శంకర్ మాట్లాడుతూ పండుగలు కలిసి మెలిసి చేసుకోవడం వల్ల సమాజంలో ఐక్యత ఏర్పడుతుందన్నారు. ఈ విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడబడతాయని అన్నారు.

### భీంపూర్‌లో సందడిగా కాముడి దహనం..

ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి గిరిజన గ్రామాలలో హెూలీ పండుగను పురస్కరించుకొని గిరిజనులు గురువారం కామ దహనం చేశారు. వాడేగాం, రాజ్ గాడ్, డబ్బా కుచ్చి, లక్ష్మిపూర్ గ్రామాలలో డబ్బులతో అందరూ గ్రామ పొలిమేర వరకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అనంతరం పొలిమేర వద్ద వెదురు కర్రలతో మాతారి మాతరన్ తయారు చేసి కామ దహనం చేసి నృత్యాలు చేసి సందడి చేశారు.



## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**బాసర, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
బాసర ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై గణేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. బాసరతో పాటు మండల ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.



## ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి

**రెబ్బెన, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని గురువారం రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమన్నారు. సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలన్నారు.



## బొగ్గు గనుల వేలం రద్దు చేయాలి

**శ్రీరాంపూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కేంద్రం చేపట్టిన వేలం వెంటనే రద్దు చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కు మారస్వామి, రీజియన్ అధ్యక్షుడు సమ్ము రాజయ్య ఆర్కే 7గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. బొగ్గు గనుల వేలం వల్ల సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఇప్పటివరకు గనులన్నీ సింగరేణికే కేటాయించారని, నేడు ప్రైవేట్ సంస్థలకు ధారా దత్తం చేయడం కోసం వేలం ప్రక్రియ మొదలుపెట్టారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాలంటే వేలాన్ని అడ్డుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యకుడు జైపాల్సింగ్, చంద్రయ్య, భీరయ్య పాల్గొన్నారు.

## యువత సమాజ సేవలో ముందుండాలి

**మామడ, మార్చి 13 (ప్రభాత సమాచారం)**
సమాజ సేవలో యువత ముందుండాలని ఎస్ఐ సందీప్ అన్నారు. గురువారం మండలంలోని పొన్కల్, కొరటికల్, మామడ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఆర్ డిజిటల్ క్యాంపెనింగ్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్యాడ్, పెన్నులు పంపిణీ కార్యక్ర మా నికి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా ర్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డిజి టల్ క్యాంపెనింగ్ ప్రతినిధులు నరేష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ తాము ఎప్పుడు సమాజ సేవలో ముందుంటామన్నారు. ప్రధానోపాధ్యాయులు అరవింద్ కుమార్, గంగారెడ్డి, భూమేశ్వర్, సుదర్శన్, రాజారెడ్డి, శేఖర్, రఫీ, శ్రీనివాస్ రెడ్డి, బాపయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

**విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి - మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంట శాల, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేసవి కాలంలో వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులు పఠనా సామర్థ్యాలను పరీక్షించి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ మొక్కపై దేవునిగూడెం

## గ్రామస్తుల ఆగ్రహం

**నిర్మల్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత హారంలో భాగంగా లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన వనంపై గ్రామస్తులు కన్నెర చేశారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం దేవునిగూడెం గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ తాను సీఎంగా ఉన్న హయాంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని తాను స్వయంగా మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అయితే అప్పటి అధికారులు గ్రామస్తుల ప్రయోజనాలను వారి అవసరాలను గుర్తించకుండా అనాలోచితంగా స్థలాన్ని కేటాయించారు. ఆనాడు కేసీఆర్ నాటిన మొక్క సహా ఆ స్థలంలో చెట్లు ఏపుగా పెరిగిపోయాయి. దీంతోగ్రామంలోకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగా లేకుండా పోయింది. గ్రామానికి రవాణా సౌకర్యం కరువై ఆర్టీసి బస్సులు రావడంలేదని గ్రామస్తులు నిరసనకు దిగారు. గ్రామంలో ఆలయాలకు స్థలం లేదని గతంలో తాము నిర్మించాలనుకున్న ఆలయ స్థలంలో మొక్కలు నాటి అన్యాయం చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు అందరూ ఏకమై కేసీఆర్ మొక్కలు నాటిన స్థలంలో పెరిగిన చెట్లను నరికి వేస్తున్నారు.



### మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

## దిష్టి బొమ్మ దహనం



**ఉట్నూర్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

అసెంబ్లీ సమావేశాల్లో అభివృద్ధిపై చర్చిస్తున్న సమయంలో స్పీకర్ మీద బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన దురుసు వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువా రం ఉట్నూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్పీకర్‌పై దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యుమ్, బ్లాక్ అధ్యక్షులు ఇక్బాల్, పాక్స్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ రాజేశ్వర్, జైనూర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బానోత్ జైవంత్, భూమన్న, మైనారిటీ మండల ప్రెసిడెంట్ అర్షద్, నిసార్, మహేందర్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఒంటిపూట బడులు

- ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు
- పది పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి స్కూళ్లు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

ఎండలు దంచికొడుతున్నాయి. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## హ్యాపీ హోలీ..

- సంప్రదాయ పద్ధతుల్లో పండుగ జరుపుకుందాం
- జిల్లా వ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ చెక్ పోస్టులు
- నదులు, వాగులు, చెరువుల్లో స్నానానికి వెళ్లొద్దు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

హోలీ పర్వదినాన్ని సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా ఎస్పీ ప్రజలకు సూచనలు చేశారు. సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందుపాలు కావొద్దన్నారు. తప్పనిసరై వెళ్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లొద్దన్నారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు ముమ్మర పెట్రోలింగ్ ఉంటుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెడ్తారని తెలిపారు. ప్రజలందరికీ ముందస్తు హోలీ శుభాకాంక్షలు చెప్పారు.



## ప్రైవేట్ క్లినిక్‌లలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

**జన్నారం, మార్చి 13 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ప్రైవేట్ క్లినిక్‌లో మంచిర్యాలకు చెందిన టీజీఎంసీ, ఐఎంఏ టాస్క్‌ఫోర్స్ కమిటీ బృందం గురువారం తనిఖీలు నిర్వహించారు. జన్నారం ఎముకల దవాఖానా, మణికంఠ క్లినిక్‌లో తనిఖీ చేసినట్లు టీజీఎంసీ సభ్యుడు శ్రీనివాస్ తెలిపారు. మోతాదుకు మించి యాంటీబయోటిక్, నొప్పి మందులు, ఐవీ ఫ్లూయిడ్స్, ఇతర హైషెడ్యూల్ మందులు ఇస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు. ఎముకల దవాఖానాలో విరిగిన ఎముకలకు వచ్చీరాని వైద్యం చేస్తూ అంగవైకల్యానికి కారణం అవుతున్నారన్నారు. అనారోగ్య సమయంలో దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. టీజీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు సంతోష్, టాస్క్ ఫోర్స్ సభ్యులు అనిల్, విశ్వేర్ రావు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY